VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ ఆదివారం 07 జూలై 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:01 సంచిక: 348

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




3లో

**బాధిత కుటుంబాలకు అండగా ఉంటా**



హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శనివారం చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎనుముల రేవంత్‌రెడ్డి, నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

# విభజన సమస్యల పరిష్కారానికి మూడంచెల విధానం

- ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు,
- మంత్రులతో రెండు కమిటీల ఏర్పాటు
- తొలుత వాటి పరిధిలో చర్చలు
- పరిష్కారం కానివి సీఎంల వద్దకు
- నిర్ణీత వ్యవధిలో సమస్యల పరిష్కారం
- డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడికి ఉమ్మడి కృషి
- సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు భేటీలో నిర్ణయం
- రెండు గంటలపాటు చర్చలు

హైదరాబాద్: హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శనివారం చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎనుముల రేవంత్‌రెడ్డి, నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలకు అనుగుణంగా అన్ని అంశాలను నిర్ణీత వ్యవధిలో సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఇద్దరు సీఎంలు అభిప్రాయపడ్డారు. పెండింగ్ సమస్యలను మూడంచెల విధానంలో పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. ఈమేరకు రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ముగ్గురేసి అధికారులతో ఒక కమిటీ, రెండు రాష్ట్రాల మంత్రులతో మరో కమిటీ ఏర్పాటు చేయాలని, అక్కడ కూడా పరిష్కారమవని వాటిపై ఇద్దరు సీఎంల సమక్షంలో చర్చలు జరపాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ భేటీలో ఇరు రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తులను అధికారికంగా ఇచ్చిపుచ్చుకున్నారు.

సుహృద్భావ వాతావరణంలో..

ఇరు రాష్ట్రాల సీఎంల రాకతో ప్రజాభవన్ సందడిగా మారింది. భేటీ సందర్భంగా ఇద్దరు సీఎంలు ఆప్యాయంగా పలకరించుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తమ మంత్రులు, అధికారులను పరిచయం చేయగా.. చంద్రబాబునాయుడు ఏపీ మంత్రులు, అధికారులను పరిచయం చేశారు. అనంతరం దాదాపు రెండు గంటలపాటు సమావేశం సుహృద్భావ వాతావరణంలో జరిగింది. త్వరలోనే సీఎస్‌లు, ఉన్నతాధికారులతో ఏర్పాటయ్యే కమిటీలు అన్ని అంశాలను చర్చించి పరిష్కారం కనుగొంటుంది. అక్కడ పరిష్కారమవని అంశాలపై మంత్రుల కమిటీ చర్చించి నిర్ణయం తీసుకుంటుంది. ఈ రెండంచెల్లో అంగీకారం కుదిరిన అంశాలకు ఇద్దరు సీఎంలు ఆమోదముద్ర వేయాలని నిర్ణయించారు. అధికారులు, మంత్రుల కమిటీల్లో తేలని అంశాలను ముఖ్యమంత్రుల వద్ద చర్చించి పరిష్కారం కనుగొనాలని అంగీకారానికి వచ్చారు. అలాగే మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై ఉమ్మడిగా యుద్ధం చేయాలని ఇద్దరు సీఎంలు నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరిశ్రమలు, రవాణా శాఖల మంత్రులు శ్రీధర్‌బాబు,

పొన్నం ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక, రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖల మంత్రులు కందుల దుర్గేశ్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్‌రెడ్డి, తెలంగాణ

సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు పాల్గొన్నారు. తెలంగాణ, ఏపీల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు శాంతికుమారి, నీరబ్‌కుమార్ ప్రసాద్, ఇరు రాష్ట్రాల అధికారులు రామకృష్ణారావు, రఘునందన్‌రావు, కృష్ణభాస్కర్, కార్తికేయ మిశ్ర, జానకి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ జనరల్ తదితరులు పాల్గొన్నారు.



2లో

## అన్ని సమస్యలపై కమిటీల్లో చర్చ

- పరస్పర అవగాహనతో పరిష్కారానికి కృషి
- అధికారుల కమిటీలో చర్చించి నిర్ణయాలు
- అక్కడ పరిష్కారం కాకపోతే మంత్రుల కమిటీలో చర్చ
- ఆ తరవాత సిఎంల కమిటీలో నిర్ణయాలు
- వివరాలు వెల్లడించిన భట్టి, అనగాని

## ప్రభుత్వ సలహాదారుగా కెకె

### కేబినేట్ ర్యాంక్ కల్పిస్తూ ఉత్తర్వులు



హైదరాబాద్: మాజీ ఎంపీ, సీనియర్ నేత కే.కేశవరావు ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. ఆయనకు కేబినెట్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. బీఆర్ ఎస్ పార్టీలో సీనియర్ లీడర్ గా, కేసీఆర్ కు సన్నిహితుడిగా కొనసాగిన కేకే .. ఈ మధ్యే ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. తర్వాత రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేకే కూతురు జిహెచ్ఎంసి

మేయర్ గా ఉన్న గద్వాల్ విజయలక్ష్మి కూడా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. కెకె రాజ్యసభ ఎంపీగా తన పదవీకాలం ఇంకా రెండేండ్లు మిగిలి ఉండగానే రాజీనామా చేశారు.



2లో

## 9నబల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం



2లో

## నేడు గోల్కొండ బోనాలు

## రసాభాసగా గ్రేటర్ కార్పోరేషన్ సమావేశం

- బిజెపి, బిఆర్ఎస్ కార్పోరేటర్ల ఆందోళన
- మేయర్ పోడియం చుట్టుముట్టి రాజీనామాకు డిమాండ్
- ప్లకార్డులు ప్రదర్శించిన బిఆర్ఎస్ కార్పోరేటర్లు



**హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొమ్మిదో కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. బీఆర్ఎస్ ,బీజేపీ కార్పొరేటర్లు సమావేశం ప్రారంభానికి ముందే ప్రధాన కార్యాలయం ఆవరణలో ఆందోళనకు దిగారు. అనంతరం శనివారం ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం కాగా.. నిరసనలతో కొద్ది నిమిషాల్లోనే మీటింగ్ గందరగోళంగా మారింది. బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. ఆమె పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని.. మేయర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మేయర్ విజయలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ అని మేయర్ అన్నారు. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో సమావేశం నుంచి వెళ్లిపోయారు. మీటింగ్ 15 నిమిషాలు వాయిదా వేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. వాయిదా అనంతరం సమావేశాలు తిరిగి ప్రారంభం కాగా.. నేతలు తమ పరిధిలోని సమస్యలను ఏకరవు పెట్టారు.

బల్దియా కౌన్సిల్ సమావేశానికి కాంగ్రెస్ ,బీఆర్ఎస్, ఎంఐఎం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్ అఫీషియో సభ్యులు, బీజేపీ నేతలు హాజరయ్యారు. కాగా, మేయర్, డిప్యూటీ మేయర్లపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమయ్యారు. మేయర్ గద్వాల విజయలక్ష్మితో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత, మరికొంత మంది కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో వీరి రాజీనామాకు పట్టుబట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ క్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన గ్రేటర్ ప్రజా ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కావాలని నిర్దేశిరచింది. పార్టీ మారిన మేయర్ రాజీనామా డిమాండ్, ఇతర సమస్యలపై బహిరంగంగా ప్రశ్నించేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమయ్యారు. 150 మంది కార్పొరేటర్లలో ఇద్దరు ఎంఐఎం కార్పొరేటర్లు ఎమ్మెల్యేలు. మరో ఇద్దరు ఎర్రగడ్డ, గుడిమల్కాపూర్ కార్పొరేటర్లు చనిపోయారు. ప్రస్తుతం 47 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు.



## ఉనికి కోసమే కాంగ్రెస్, బిజెపిల విమర్శలు

### అభివృద్ధి అంటే ఏమిటో చూపిన కెసిఆర్

**సిద్దిపేట** ఉమ్మడి ఎపిలో తెలంగాణలో అన్నివర్గాలకు అన్యాయమే జరిగిందని, ఎరువులు, విత్తనాలు, కరెంటు కోసం రోడ్లెక్కిన విషయం తెలిసిందేనని అటవీ అభివృద్ధిశాఖ మాజీ ఛైర్మన్ గజ్వెల్ బిఆర్ఎస్ నేత వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి ఎన్నో కొత్త పథకాలను తెచ్చిన కేసీఆర్ ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉన్నారన్నారు. ఇంటింటికి మంచినీరు, నిరంతర కరెంట్, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కెసిఆర్ ఘనత అన్నారు. ఉనికికోసమే కాంగ్రెస్,బిజెపి నేతలు కెసిఆర్‌పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు కావాలనే విమర్శలు చేస్తున్నారని అన్నారు. స్వార్థరాజకీయాల కోసమే బిజెపి విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఉనికిని చాటుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఉద్యమ సమయంలో ఆంధ్ర ప్రాంత నాయకులకు వంత పాడుతూ

తెలంగాణకు ద్రోహం చేసిన విషయం ప్రజలు ఇంకా మరచిపోలేదని

తెలిపారు.

రాష్ట్రంలో కెసిఆర్ చేసిన అబివృద్ధిని చూసి ఓర్వలేని వారు విమర్శలు చేస్తున్నాయని వంటేరు విమర్శించారు.



# 9న బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

### పక్కాగా ఏర్పాట్లు చేయాలన్న ఎమ్మెల్యే తలసాని



హైదరాబాద్: బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం పురస్కరించుకుని వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 9 వ తేదీన బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం జరగనున్న నేపథ్యంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన ఆలయ పరిసరాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. ప్రతి ఏడాది నిర్వహించే అమ్మవారి కళ్యాణాన్ని వీక్షించేందుకు లక్షలాదిమంది భక్తులు వస్తుంటారని, వారు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. 2014కు ముందు అమ్మవారి కళ్యాణాన్ని ఆలయం లోపల నిర్వాహించేవారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆలయం ముందు, పక్కన రెండు భారీ రేకుల షెడ్లను నిర్మించి ఆలయం ముందు రేకుల షెడ్డు కింద అత్యంత ఘనంగా వేలాదిమంది భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

# రెండు కమిటీలు

హైదరాబాద్: హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శనివారం చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత పదేళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎనుముల రేవంత్‌రెడ్డి, నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలకు అనుగుణంగా అన్ని అంశాలను నిర్ణీత వ్యవధిలో సామరస్యంగా పరిష్కరించుకోవాలని ఇద్దరు సీఎంలు అభిప్రాయపడ్డారు. పెండింగ్ సమస్యలను మూడంచెల విధానంలో పరిష్కరించుకోవాలని నిర్ణయించారు. ఈమేరకు రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ముగ్గురేసి అధికారులతో ఒక కమిటీ, రెండు రాష్ట్రాల మంత్రులతో మరో కమిటీ ఏర్పాటు చేయాలని, అక్కడ కూడా పరిష్కారమవని వాటిపై ఇద్దరు సీఎంల సమక్షంలో చర్చలు జరపాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ భేటీలో ఇరు రాష్ట్ర ప్రభుత్వాల విజ్ఞప్తులను అధికారికంగా ఇచ్చిపుచ్చుకున్నారు.

సుహృద్భావ వాతావరణంలో..

ఇరు రాష్ట్రాల సీఎంల రాకతో ప్రజాభవన్ సందడిగా మారింది. భేటీ సందర్భంగా ఇద్దరు సీఎంలు ఆప్యాయంగా పలకరించుకున్నారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తమ మంత్రులు, అధికారులను పరిచయం చేయగా.. చంద్రబాబునాయుడు ఏపీ మంత్రులు, అధికారులను పరిచయం చేశారు. అనంతరం దాదాపు రెండు గంటలపాటు సమావేశం సుహృద్భావ వాతావరణంలో జరిగింది. త్వరలోనే సీఎస్‌లు, ఉన్నతాధికారులతో ఏర్పాటయ్యే కమిటీలు అన్ని అంశాలను చర్చించి పరిష్కారం కనుగొంటుంది. అక్కడ పరిష్కారమవని అంశాలపై మంత్రుల కమిటీ చర్చించి నిర్ణయం తీసుకుంటుంది. ఈ రెండంచెల్లో అంగీకారం కుదిరిన అంశాలకు ఇద్దరు సీఎంలు ఆమోదముద్ర వేయాలని నిర్ణయించారు. అధికారులు, మంత్రుల కమిటీల్లో తేలని అంశాలను ముఖ్యమంత్రుల వద్ద చర్చించి పరిష్కారం కనుగొనాలని అంగీకారానికి వచ్చారు. అలాగే మాదక ద్రవ్యాలు, సైబర్ నేరాలపై ఉమ్మడిగా యుద్ధం చేయాలని ఇద్దరు సీఎంలు నిర్ణయం తీసుకున్నారు. సమావేశంలో తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పరిశ్రమలు, రవాణా శాఖల మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక, రెవెన్యూ, రోడ్లు భవనాల శాఖల మంత్రులు కందుల దుర్గేశ్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్‌రెడ్డి, తెలంగాణ సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాలరావు పాల్గొన్నారు. తెలంగాణ, ఏపీల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు శాంతికుమారి, నీరబ్‌కుమార్ ప్రసాద్, ఇరు రాష్ట్రాల అధికారులు రామకృష్ణారావు, రఘునందన్‌రావు, కృష్ణభాస్కర్,



కార్తికేయ మిశ్ర, జానకి, ఇంటెలిజెన్స్ అదనపు డైరెక్టర్ జనరల్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు సాదర స్వాగతం

నిర్ణయించిన సమయానికి ముందే తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాభవన్‌కు చేరుకున్నారు. ఆయన సాయంత్రం 5.47 గంటలకు రాగా, తర్వాత ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వచ్చారు. ఆరు గంటలకు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు చేరుకున్నారు. ఆయనకు రేవంత్‌రెడ్డి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. భట్టి, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సైతం చంద్రబాబుకు పుష్పగుచ్ఛాలు అందించారు. సాయంత్రం 6.10 గంటలకు ప్రారంభమైన సమావేశంలో తొలుత చంద్రబాబును శాలువాతో సత్కరించిన రేవంత్... ప్రజాకవి కాళోజీ నారాయణరావు రచించిన 'నా గొడవ' పుస్తకాన్ని బహూకరించారు. చంద్రబాబు సైతం రేవంత్, భట్టి విక్రమార్కలను శాలువాలతో సత్కరించి, వేంకటేశ్వరస్వామి ప్రతిమలను అందజేశారు.

అంశాలవారీగా చొరవ తీసుకున్న సీఎంలు

పెండింగ్ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు... అధికారుల సూచనలను తీసుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరు సీఎంలు అంశాలవారీగా చొరవ తీసుకుని, న్యాయపరమైన చిక్కులపైనా చర్చించారు. అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఇరురాష్ట్రాలకు సంబంధించిన అంశాలపై తమ పరిధిలో ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరించాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. అధికారులు తొలుత... విభజన చట్టంలోని 9, 10 షెడ్యూళ్లలో ఉన్న సంస్థల ఆస్తుల విభజన, ఏపీ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశం, విద్యుత్ సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు, 15 ఎయిడెడ్ ప్రాజెక్టుల రుణ పంపకాలు, రెండు రాష్ట్రాల స్థానికత కలిగిన ఉద్యోగుల మార్పిడికి సంబంధించిన అంశాలను వివరించారు. ఆయా అంశాలపై ఇద్దరు సీఎంలు తమ అభిప్రాయాలను తెలియజేశారు. అన్నింటిపైనా విస్తృతంగా చర్చించి, ఏకాభిప్రాయానికి రావాలని సూచించారు. సీఎస్‌లు, మంత్రుల కమిటీల పరిధిలో పరిష్కారం దొరకని వాటిపై తమ స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రెండు నుంచి మూడు వారాల వ్యవధిలో సీఎస్‌ల ఉన్నతస్థాయి కమిటీ సమావేశం నిర్వహించాలని సూచించారు.

నీటిపారుదల అంశాలపై చర్చ సందర్భంగా తెలంగాణ నుంచి ఏపీలో కలిపిన ఎటపాక, కన్నాయిగూడెం, గుండాల, పురుషోత్తపట్నం, పిచుకలపాడు గ్రామ పంచాయతీలను తమకు తిరిగివ్వాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. దీనిపై ఏపీ అధికారులు స్పందిస్తూ... ఒక రాష్ట్రంలోని గ్రామాలను వేరే రాష్ట్రంలో కలపాలంటే కేంద్ర ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ఉమ్మడిగా ప్రయత్నించాలని, ఎగువ రాష్ట్రాలతో నీటి వాటాలపై కలిసి పోరాడేలా ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని నిర్ణయించారు.

భవనాలు కావాలి: ఏపీ

స్థలమే ఇస్తాం: తెలంగాణ

చర్చ సందర్భంగా హైదరాబాద్‌లోని కొన్ని భవనాలు కావాలని ఏపీ అధికారులు కోరారు. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి నిరాకరించినట్లు తెలిసింది. తెలంగాణ అవసరాల దృష్ట్యా హైదరాబాద్‌లో స్థిరాస్తులు ఇచ్చే పరిస్థితి లేదని, ఏపీ ప్రభుత్వం తరఫున దరఖాస్తు చేసుకుంటే స్థలం కేటాయిస్తామని, అందులో దిల్లీలోని ఏపీభవన్ తరహాలో భవనాలు నిర్మించుకోవాలని రేవంత్ సూచించారు.

ప్రజలకు ఆమోదయోగ్యంగా నిర్ణయాలు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం సమస్యలు పెండింగులో ఉండడం వల్ల తెలంగాణకు ఇబ్బందులున్నాయి. ఏపీకి కూడా ఇది సమస్యగా ఉంది. ఏపీ సీఎం చంద్రబాబునాయుడు చర్చల ద్వారా పరిష్కరించుకుందామని లేఖ రాయడం ఆనందం కలిగించింది. దానికి వెంటనే అంగీకారం తెలిపాను. ప్రపంచంలో చర్చలతో పరిష్కారం కానిదేదీ ఉండదు. ఆ దిశగా కలిసి నడుద్దాం. రెండు రాష్ట్రాల ప్రజలకు ఆమోదయోగ్యంగా నిర్ణయాలు తీసుకుందాం. కృష్ణా నీటి పంపకాలపై కేంద్రంతో మాట్లాడుదాం.

# అన్ని సమస్యలపై కమిటీల్లో చర్చ

**హైదరాబాద్:** సీఎంల భేటీలో అనేక అంశాలపై లోతుగా చర్చలు జరిగాయని.. పదేళ్లుగా పరిష్కారం కాని అంశాలపై చర్చించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీలో సీఎస్, ముగ్గురు సభ్యులు ఉంటారని చెప్పారు. సమస్యలు త్వరగా పరిష్కరించుకోవాలని నిర్ణయించామని అన్నారు. కమిటీ పరిష్కరించలేని సమస్యలపై మంత్రులతో కమిటీ వేస్తామని వెల్లడించారు. కమిటీల ద్వారా విభజన సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాభవన్‌లో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ముగిసిన తర్వాత భేటీ వివరాలను భట్టి విక్రమార్క, ఏపీ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మీడియాకు వెల్లడించారు. గత పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని అంశాలపై సమావేశంలో మాట్లాడుకున్నాం. రెండురాష్ట్రాల ముఖ్యమంత్రులు కూలంకషంగా చర్చించిన తర్వాత ఒక నిర్ణయానికి వచ్చాం. ఇరు రాష్ట్రాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీ వేయాలని నిర్ణయించాం.

సీఎస్‌లు, ముగ్గురు అధికారులతో రెండు వారాల్లోగా కమిటీ ఏర్పాటు చేస్తాం. వీరి స్థాయిలో పరిష్కారం కాని సమస్యలపై మంత్రులతో మరో కమిటీని వేయాలని తీర్మానించాం. అక్కడ కూడా పరిష్కారం కాని అంశాలుంటే ముఖ్యమంత్రుల స్థాయిలో పరిష్కార మార్గం కనుగొనాలని నిర్ణయించాం అని వివరించారు.. అలాగే డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడికి రెండు తెలుగు రాష్ట్రాలు సంయుక్తంగా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించాం' అని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఏపీ మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగు జాతి హర్షించే రోజు అని వ్యాఖ్యానించారు. విభజన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సీఎంలు మందుకు రావడం శుభపరిణామమన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ఏపీలోనూ చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. తెలంగాణ మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఏపీ మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, కందుల దుర్గేశ్ తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. విభజన సమస్యలపై ప్రజా భవన్‌లో రెండు గంటలపాటు ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ఇరు రాష్ట్రాల మంత్రులతో ఉప సంఘం వేయాలని నిర్ణయం తీసుకున్నారు. శాఖలవారీగా చర్చల కోసం అధికారులతో మరో కమిటీ వేస్తామని సూతప్రాయంగా తెలిపారు. చర్చల ద్వారా, పట్టు విడుపులతో సమస్యలు పరిష్కరించుకోవాలని సమావేశంలో ముఖ్యమంత్రులు అంగీకారం తెలిపారు. నీటి పంపిణీపై మరోసారి సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారు. భద్రాచలం నుంచి ఆంధప్రదేశ్‌లో కలిపిన ఏడు మండలాల్లో గల 5 గ్రామాలను తెలంగాణకు ఇవ్వాలని చంద్రబాబును రేవంత్ రెడ్డి అడిగారని తెలిసింది. ఎటపాక, గుండాల, పురుషోత్తపట్నం, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు పంచాయతీలను విలీనం చేయాలని కోరినట్టు సమాచారం. ఇదే అంశంపై కేంద్ర హోం శాఖకు లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిసింది. హైదరాబాద్‌లో కొన్ని భవనాలు తమకు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. అందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తిరస్కరించారని వార్తలు వస్తున్నాయి.

# రసాభాసగా గ్రేటర్ కార్పోరేషన్ సమావేశం

**హైదరాబాద్:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొమ్మిదో కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. బీఆర్ఎస్ ,బీజేపీ కార్పొరేటర్లు సమావేశం ప్రారంభానికి ముందే ప్రధాన కార్యాలయం ఆవరణలో ఆందోళనకు దిగారు. అనంతరం శనివారం ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం కాగా.. నిరసనలతో కొద్ది నిమిషాల్లోనే మీటింగ్ గందరగోళంగా మారింది. బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. ఆమె పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని.. మేయర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మేయర్ విజయలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ అని మేయర్ అన్నారు. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో సమావేశం నుంచి వెళ్లిపోయారు. మీటింగ్ 15 నిమిషాలు వాయిదా వేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. వాయిదా అనంతరం సమావేశాలు తిరిగి ప్రారంభం కాగా.. నేతలు తమ పరిధిలోని సమస్యలను ఏకరవు పెట్టారు.

బల్దియా కౌన్సిల్ సమావేశానికి కాంగ్రెస్ ,బీఆర్ఎస్, ఎంఐఎం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్ అఫీషియో సభ్యులు, బీజేపీ నేతలు హాజరయ్యారు. కాగా, మేయర్, డిప్యూటీ మేయర్లపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమయ్యారు. మేయర్ గద్వాల విజయలక్ష్మితో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత, మరికొంత మంది కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో వీరి రాజీనామాకు పట్టుబట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ క్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన గ్రేటర్ ప్రజా ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కావాలని నిర్దేశించింది. పార్టీ మారిన మేయర్ రాజీనామా డిమాండ్, ఇతర సమస్యలపై బహిరంగంగా ప్రశ్నించేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమయ్యారు. 150 మంది కార్పొరేటర్లలో

ఇద్దరు ఎంఐఎం కార్పొరేటర్లు ఎమ్మెల్యేలు. మరో ఇద్దరు ఎర్రగడ్డ, గుడిమల్కాపూర్ కార్పొరేటర్లు చనిపోయారు. ప్రస్తుతం 47 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. ఎంఐఎంకు 41 మంది, బీజేపీకి 39, కాంగ్రెస్‌కు 19 మంది సభ్యులున్నారు.

దాదాపు నాలుగున్నర నెలల తర్వాత జరుగుతున్న కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అన్ని పార్టీలకు సంబంధించి 23 ప్రశ్నలతో సుదీర్ఘంగా చర్చ సాగేలా సభ సిద్ధమైంది. ఈ క్రమంలో సమావేశం ప్రారంభం కాగానే.. బీఆర్ఎస్ కార్పొరేటర్ల నిరసనతో సభ రసాభాసగా మారింది. అనంతరం నగరంలో పారిశుద్ధ్యం సరిగ్గా లేదని.. మేయర్ సహా అధికారులు చోద్యం చూస్తున్నారని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర నేతలు సైతం జీహెచ్ఎంసీ పరిధిలోని సమస్యలు ఏకరవు పెట్టారు. వానా కాలం సమీపించినా నాలాల్లో పూడిక తీత పనులు జరగట్లేదని ఆందోళనకు దిగారు. చెరువులు కబ్జాకు గురవుతున్నాయని.. ఖాళీ పైపులు, గుర్రపు డెక్కలతో కొందరు కార్పొరేటర్లు నిరసన తెలిపారు. ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేశారు.



# వ్యర్థాల పునర్వినియోగంపై వర్క్‌షాప్

అధికారులకు డిప్యూటిసి సిఎం పవన్ సూచనలు

**విజయవాడ**: వ్యర్థాలను వినియోగించే పక్రియను శాస్త్రీయంగా నిర్వహించాలని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు సూచించారు. వీటిపై అవగాహన కోసం గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆయన పరిశీలించారు. వ్యర్థాల విషయంలో సృజనాత్మకంగా ఆలోచించి పునర్వినియోగిస్తే పారిశుద్ధ్య సమస్యను అధిగమించ వచ్చన్నారు.గ్రామాల్లో ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణకు అనుసరించాల్సిన విధానాలు, వాటి నుంచి ఎటువంటి ఉత్పత్తులు సాధించవచ్చన్న అంశాలపై సాలిడ్ లిక్విడ్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో గార్బేజ్ టు గోల్డ్ పేరుతో ఒక ప్రదర్శన నిర్వహించారు. చెట్ల నుంచి రాలే ఆకులను, కొమ్మలను, పొడి చెత్తను ఊడ్చిన తరవాత తగులపెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతోందన్నారు. వాటిని కంపోస్టుగా మారిస్తే ఎరువుగా ఉపయోగ పడుతుందని.. ఈ విషయంలో స్థానిక సంస్థలు తగు చర్యలు చేపట్టాలన్నారు. రీ సైకిల్ కాని వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించకుండా చూడాలని కోరారు.

స్థానిక సంస్థలకు వ్యర్థాలు, పారిశుద్ధ్య నిర్వహణ ఒక సవాల్‌గా మారుతోందని.. శాస్త్రీయ దృక్పథంతో ఘన, ద్రవ వ్యర్థాలను నిర్వహించడంపై అధ్యయనాలు జరుగుతున్నాయన్నారు.

# నేడు గోల్కొండ బోనాలు

బండ్ల ఊరేగింపులు, రంగం, బలిగంప ఊరేగింపు వంటి వాటితో నగర వీధులు కోలాహలంగా మారనున్నాయి. ఈ నెల 14న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి, 21న లాల్ దర్వాజ శ్రీ సింహవాహిని అమ్మవారికి యాత్రికులు బోనాలు సమర్పిస్తారు. తిరిగి గోల్కొండ కోటలో బోనాల సమర్పణతో వేడుక ముగియనుంది. జాతర ప్రారంభ సూచికగా జగదాంబిక అమ్మవారి ఆలయ మార్గంలోని మెట్లకు స్థానికులు శుక్రవారం పూజలు చేశారు. సిటీలో అత్యంత వేడుకగా జరిగే బోనాల జాతర కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు చెప్పారు. సిటీలోని అమ్మవారి ఆలయాలను అందంగా ముస్తాబు చేసినట్లు వెల్లడించారు. సంబరాలు ప్రశాంతంగా జరిగేలా పలు సెన్సిటివ్ ఏరియాలలో బలగాలను మోహరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆషాడ మాసంలో బోనాల శోభతో రాష్ట్రమంతట కూడా అమ్మవారి ఆలయాల్లో ఆదివారం, గురువారం బోనాలను సమర్పిస్తారు. ఈ నేపథ్యంలో ఈసారి కూడా బోనాల పండుగ ఆదివారం జులై 7 నుంచి ప్రారంభంకానుంది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను రాష్ట్ర, దేశ వ్యాప్తంగా నిలిచేలా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం బేగంపేట హోటల్ హరితా టూరిజం ప్లాజాలో ఆషాఢ మాసం బోనాల దశాబ్ద ఉత్సవాలు 2024కి సంబంధించిన దేవాలయాల కమిటీలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. దశాబ్ది ఉత్సవాల వేళ బోనాలను పటిష్టంగా నిర్వహిస్తామని మంత్రి సురేఖ తెలిపారు. తమకు ఇప్పుడు కలిసి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అందరికీ ఆషాఢ మాస బోనాల ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రమంతా సమృద్ధిగా వర్షాలు పడి, మంచి పంటలు పండాలని ప్రజలంతా సంతోషాలతో ఉండలని అమ్మవారిని కోరుకుంటున్నామన్నారు. జూలై 7వ తేదీ నుండి గోల్కొండ బోనాలతో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు

ప్రారంభమవుతాయన్నారు. తెలంగాణ ఆషాఢ మాస దశాబ్ది బోనాల ఉత్సవాలను ఘనంగా జరపడానికి ప్రభుత్వం తరుపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.

# నీట్ యూజి కౌన్సిలింగ్ వాయిదా

**న్యూఢిలీ:** వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ 2024 పరీక్షలో అక్రమాల వ్యవహారం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ నీట్ యూజీ కౌన్సెలింగ్‌ను జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ వాయిదా వేసింది. వాస్తవానికి ఈ కౌన్సెలింగ్ పక్రియ శనివారం నుంచే ప్రారంభం కావాల్సి ఉండగా.. తదుపరి నోటీసులు ఇచ్చేంత వరకు దాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. కొత్త తేదీలను కేంద్ర విద్యాశాఖ త్వరలోనే ప్రకటిస్తుందని తెలిపింది. కాగా.. నీట్ కౌన్సెలింగ్‌ను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించినప్పటికీ ఎన్‌టీఏ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈ ఏడాది మే 5వ తేదీన దేశవ్యాప్తంగా నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ అవడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వార్తలు రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు రావడంపైనా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. నీట్ అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు సహా నీట్‌ను రద్దు చేయాలన్న డిమాండ్లతో సుప్రీం కోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. నీట్-యూజీ పరీక్షను రద్దు చేయడం హేతుబద్ధం కాదు. దీనిపై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం.. కౌన్సెలింగ్ వాయిదా వేయాలన్న పిటిషనర్ల అభ్యర్థులను తోసిపుచ్చింది. మరోవైపు, సుప్రీం ఆదేశాల మేరకు ఇటీవల గ్రేస్ మార్కులు కలిపిన విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించి సవరించిన నీట్ ర్యాంకుల జాబితాను ఎన్‌టీఏ విడుదల చేసింది. ఈ క్రమంలోనే అక్రమాల ఆరోపణలపై కేంద్రం, ఎన్‌టీఏ శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానానికి అఫిడవిట్లు సమర్పించాయి. నీట్-యూజీ పరీక్షను రద్దు చేయడం వల్ల నిజాయతీ కలిగిన లక్షల మంది అభ్యర్థులు నష్టపోతారని కేంద్రం సుప్రీంకోర్టు (ఌాబూస।ప। అనీబీసబి)కు తెలిపింది. పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు రుజువులు లేనప్పుడు ఆ చర్య చేపట్టడం హేతుబద్ధం కాదని స్పష్టం చేసింది. ఈ పిటిషన్లపై జులై 8న తదుపరి విచారణ జరగనుంది. ఈ పరిణామాల వేళ కౌన్సెలింగ్‌ను వాయిదా వేయడం గమనార్హం.

# 22నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**న్యూఢిల్లీ,:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించి, నరేంద్రమోదీ నేతృత్వంలో మూడోసారి ఎన్డీయే కూటమి కొలువుదీరిన వేళ..ఇటీవలే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం జులై 23న బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మరోమారు బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో జులై 22 నుంచి ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ఎన్నికల సంవత్సరం కావడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 1న నిర్మలమ్మ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను తీసుకొస్తున్నారు. మోదీ 3.0లో ప్రవేశపెట్టనున్న తొలి బడ్జెట్ ఇదే. దీంతో వరసగా ఏడుసార్లు బడ్జెట్ సమర్పించిన ఘనతను నిర్మలా సీతారామన్ అందుకోనున్నారు. ఇప్పటి వరకు మొరార్జీ దేశాయ్ వరసగా ఆరుసార్లు బడ్జెట్ సమర్పించారు. 2019లో రెండోసారి మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీతారామన్‌కు ఆర్థిక శాఖ బాధ్యతలు అప్పగించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తర్వాత బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండో మహిళగా గుర్తింపు పొందారు. ఎప్పటిలా సూట్‌కేసులో కాకుండా రాజముద్ర ఉన్న ఎరుపు రంగు వస్త్రంలో బడ్జెట్ ప్రతులను తీసుకొచ్చే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు.

వేగుచుక్క
TELUGU DAILY NEWS
3
ఆదివారం 07 జూలై 2024



# సీజనల్ వ్యాధులపై ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి.

## - రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్.






**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జూలై 06**

వర్షాకాలంలో ప్రబలే సీజన్ వ్యాధులను నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శనివారం వైద్య ఆరోగ్యశాఖతో పాటు పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి వైద్యారోగ్య శాఖ కమిషనర్ కర్ణన్ సమీక్ష జరిపారు. జిల్లాలో మలేరియా, డెంగ్యూ, విషజ్వరాల పరిస్థితి గురించి ఆరా తీశారు. గడిచిన మూడేళ్ళుగా జిల్లాలో ఎలాంటి మలేరియా కేసులు నమోదు కాలేదని, అయితే పట్టణ ప్రాంతాలలో ఒకింత వేగంగా విస్తరిస్తున్న డెంగ్యూ వ్యాధిని నియంత్రించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృత చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్యారోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖలు కూడా పరస్పర సమన్వయంతో పని చేస్తూ, సీజనల్ వ్యాధుల నివారణకు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తూ, అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే ఆయిల్ బాల్స్ వేయాలని, గంబూషియా చేప పిల్లలను వదలాలని, పిచికారీ మందు వేయించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. డెంగ్యూ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని ఇండ్లు, సంస్థలలో చేపట్టి, నిలువ నీటినంతటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి నివాస ప్రాంతాన్ని ఏ.ఎన్.ఎంలు, ఆశ వర్కర్లు సందర్శించాలని, ఇంటి లోపల, పరిసరాలలో నిలువ నీరు, చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. మున్సిపాలిటీలలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ సీజనల్ వ్యాధులను నివారించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో జింక్ మాత్రలు, ఓ.ఆర్.ఎస్.

అందుబాటులో ఉంచాలని అన్నారు. డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులకు సంబంధించిన వివరాలను ప్రైవేట్ ఆసుపత్రులు సైతం అందించేలా చూడాలన్నారు.

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, మున్సిపల్, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖలు వైద్యారోగ్య శాఖతో సమన్వయము ఏర్పర్చుకుని, డెంగ్యూ, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అన్నారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అదనపు సంచాలకులు అమర్ సింగ్, అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ తరుణ్ కుమార్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ సమస్యపై "తిరుగుబాటు" తప్పదు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జులై 6:**

**డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలి.**

**పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్.**

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వానికి నిరుద్యోగుల తిరుగుబాటు తప్పదని, తగిన గుణపాఠం చెబుతామని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.పిడిఎస్ యూ ఆద్వర్యంలో నిరుద్యోగులతో కలిసి జిల్లా కేంద్రంలోని సెంట్రల్ లైబ్రరీ వద్ద శనివారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి నేడు ఉద్యోగ నోటిఫికేషన్ లలో తక్కువ పోస్టులను మాత్రమే భర్తీ చేస్తున్నారని, టీచర్ల ప్రమోషన్లలో వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, 20 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ ప్రకటించాలని, ప్రిపరేషన్ కి కొన్ని రోజులు పొడగించి డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలని, గ్రూప్ 2,3 ,పోస్టులను వెంటనే పెంచాలని, గ్రూప్-1 మెయిన్స్ కు 1:100 పిలవాలని , ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయాలని ,గురుకుల అభ్యర్థులకు న్యాయం చేయాలని అన్ని శాఖలలో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, రవి, హరీష్ , సంజు , శ్రీకాంత్, అలేఖ్య, సాయిప్రసాద్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు .

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

## గేమ్‌జోన్ బాధితులకు రాహుల్ పరామర్శ



**అహ్మదాబాద్:** కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గుజరాత్ లో పర్యటిస్తున్నారు. కొన్నేళ్లలో వివిధ ఘటనలు, ప్రమాదాల్లో మృతి చెందిన బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. లోక్‌సభలో సమస్యలపై ప్రజల తరఫున గళమెత్తుతానని మాటిచ్చారు. ఇటీవల రాజ్‌కోట్‌లోని గేమ్‌జోన్‌లో అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను రాహుల్ గాంధీ పరామర్శించినట్లు కాంగ్రెస్ తెలిపింది. 2022లో మోర్బి వంతెన కూలడం, రాజ్‌కోట్‌లోని టీఆర్‌పీ గేమ్ జోన్‌లో అగ్నిప్రమాదం, ఇతర ప్రమాదాలకు ప్రభావితమైన బాధితులు కాంగ్రెస్ కార్యాలయంలోని రాహుల్‌ని కలిసి సమస్యలను చెప్పుకున్నారు. ఆయా ప్రమాదాలకు కారణమైన నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని.. ఏళ్లుగా పోరాడుతున్నా తమకు న్యాయం జరగడం లేదని మొరపెట్టుకున్నారు. బాధితుల సమస్యలను విన్న రాహుల్.. వారి తరఫున లోక్‌సభలో గళమెత్తు తానంటూ హామీ ఇచ్చారు. న్యాయం జరిగేంత వరకు పోరాడుతానంటూ బాధిత కుటుంబాలకు మాటిచ్చారు.

# వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలి.

## - రాష్ట్ర వైద్యారోగ్యశాఖ కమిషనర్ అర్వి కర్ణన్.
## - ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ.






**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, జులై 6:**

సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా కట్టుదిట్టంగా వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ కమిషనర్ అర్వి కర్ణన్ ఆదేశించారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని డయాలసిస్, ఆపరేషన్ థియేటర్, పాలియేటివ్ కేర్ సెంటర్ , శస్త్ర చికిత్స వార్డ్, ఎమర్జెన్సీ వార్డ్ రక్త నిధి కేంద్రం, సెంట్రల్ ల్యాబ్, స్కానింగ్ కేంద్రం, ఆర్టీసీ ఆర్ కేంద్రం లను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యాసదుపాయల గురించి వాకబు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం అయినందున సీజనల్ వ్యాధులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నదని ఆసుపత్రికి జ్వరాలతో వచ్చే ప్రతి ఒక్కరికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి డెంగ్యూ, మలేరియా, డయేరియా లాంటి వ్యాధులు వ్యాపించకుండా వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదమని, ఆస్పత్రిలో అన్ని రకాల ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని సుదూర ప్రాంతాల నుండి వివిధ రకాల వైద్య సేవలకు వచ్చే ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఆసుపత్రిలో సదుపాయాలు, రోగి సహాయకుల కోసం మౌలిక వసతులను హాస్పిటల్ పర్యవేక్షకులను అడిగి తెలుసు కున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలపై ఎప్పటి కప్పుడు అప్రమత్తం చేయాలని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సైతం ప్రభుత్వ వైద్య సేవలు అందించాలని కమిషనర్ వైద్యులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ హాస్పిటల్ కు ధీటుగా వైద్య సేవలు అందించేందుకు వైద్యాధికారులు కృషి చేయాలని అన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వైద్య సేవలకు వచ్చే ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నామని, వైద్య సేవలకు ప్రజలు ప్రయివేటు హాస్పిటల్ కు వెళ్లకుండా చూడాలని, గర్భిణీ స్త్రీలకు అవస్తమైన అన్ని రకాల స్కానింగ్ లను నిర్వహించి ఆన్లైన్లో రిపోర్ట్ అందించాలని వైద్యాధికారులను కమిషనర్ అదేచించారు. ఈ సందర్భంగా టి దయాగ్నస్టిక్ హాబ్ పరిశీలించారు ఈ కార్యక్రమంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్, డిసిహెచ్ఎస్ విజయలక్ష్మి, ఆసుపత్రి సూపరింటిండెంట్ బన్సీలాల్, ఆస్పత్రి ఆర్ఎంఓలు శ్రీనివాస్, సుజాత, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# వివాహేతర బంధం... పెళ్లికి ముందే గర్భం.



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, జులై 6**

**ఓ ప్రైవేటు ఆస్పత్రితో డెలివరీకి గర్భిణీ రూ.2 లక్షలకు డీల్.. రూ.20 వేలకు ఆడ శిశువును అమ్మేసిన ఆస్పత్రి.**

**కామారెడ్డిలో అమానుష ఘటన.. వైద్యుడు సహా 8 మంది అరెస్ట్.**

వివాహేతర బంధంతో పెళ్లికి ముందే గర్భం దాల్చిన ఒక మహిళ, పుట్టబోయే బిడ్డను వదిలించు కోవాలనుకున్నది. డెలివరీకి ఓ వైద్యున్ని సంప్రదించగా రూ" 2 లక్షలకు ఒప్పందం చేసుకున్నాడు. గర్భిణి నుంచి పెద్ద మొత్తంలో డబ్బు తీసుకొని గుట్టుచప్పుడు కాకుండా డెలివరీ చేయడంతోపాటు ఆడ శిశువును రూ" 20 వేలకు విక్రయించిన ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుడు. ఈ అమానుష ఘటన కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగింది. విషయం తెలుసుకొని రంగంలోకి దిగిన పోలీసులు ఆస్పత్రి వైద్యుడు తో పాటు మొత్తం 8 మందిని అరెస్ట్ చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి వివరాలు వెల్లడించారు.జిల్లాలోని తాడ్వాయి మండలం చిట్యాల గ్రామా నికి చెందిన లావణ్యకు కామారెడ్డి మండలం పోసానిపేట గ్రామానికి చెందిన మహేశ్ తో గత ఫిబ్రవరి నెలలో వివాహం జరిగింది. పెళ్లికి ముందే ఆమెకు మరొకరితో అక్రమ సంబంధం ఉండటంతో, పెళ్లి సమయానికే ఆమె గర్భం దాల్చింది. పెళ్ల యిన నెల రోజులకు భర్తకు ఈ విషయం తెలియడంతో అప్పటినుండి లావణ్య పుట్టింట్లోనే ఉంటోంది. పుట్టబోయే బిడ్డ తనతో లేకపోతే భర్త మళ్లీ చేర దీస్తాడని భావించిన లావణ్య, ఏప్రిల్ లో శ్రీరాంనగర్ కాలనీలో ఉన్న సమన్విత ఆస్పత్రిని సంప్రదించింది. గాంధారి మండల కేంద్రంలోని ప్రభుత్వ అస్పత్రిలో మెడికల్ ఆఫీసర్గా పనిచేస్తున్న వైద్యుడు ఇట్టం ప్రవీణ్ కుమార్, ఆయన తండ్రి సిద్దిరాములు ఈ ఆస్పత్రిని నదుపుతున్నారు. డెలివరీకి అంగీకరించిన వారురూ.2 లక్షలకు లావణ్య, ఆమె కుటుంబ సభ్యు లతో బేరం కుదుర్చుకున్నారు. రూ. లక్షా 30 వేలను లావణ్య కుటుంబ సభ్యులు చెల్లించారు. ఏప్రిల్ 11న అర్ధరాత్రి లావణ్యకు డెలివరీ చేయగా ఆడపిల్లకు జన్మనిచ్చింది. అప్పటికే రాజంపేటకు చెందిన ఇట్టం బాలకృష్ణ ద్వారా అతని బంధువైన సిరిసిల్లకు చెందిన దేవయ్యతో బిడ్డను కొనే వారితో డాక్టర్, ఆయన తండ్రి ఒప్పందం చేసుకు న్నారు. సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాన గ్రామానికి చెందిన భూపతి అనే వ్యక్తికి పిల్లలు లేకపోవడంతో పసిబిడ్డను కొనుగోలు చేసేందుకు ముందుకొచ్చాడు. రూ.30 వేలు తీసుకుని ఏప్రిల్ 12న పాపను భూపతి దంపతు లకు అప్పగించారు.విషయం తెలుసుకున్న లావణ్య భర్త మహేశ్ పోలీసులకు ఫిర్యాదు చేయడం తో విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో వైద్యుడు ఇట్టం ప్రవీణ్ కుమార్, ఆయన తండ్రి నదిపి సిద్దిరాములు,

ఆస్పత్రి మేనేజర్ ఉదయ్ కిరణ్, వాచ్ మెన్ బాలరాజుతో పాటు లావణ్య, మధ్యవర్తులు బాలకృష్ణ, దేవయ్య, భూపతిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించారు. కేసు నమోదు చేసి వారిని రిమాండ్ కు పంపిన పోలీసులు, పసిపాపను బాలల సంరక్షణ కేంద్రానికి తరలించారు.

# కాంగ్రెస్ డిక్లరేషన్లు.. ఉత్తమాటలేనా...!



## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జులై 6:**

ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన అన్ని డిక్లరేషన్లు.. ఉత్తమాటలేనా అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ అన్నారు. శనివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. రేవంత్ సర్కార్ ఎన్నికల ముందు హైదరాబాద్ యూత్ డిక్లరేషన్లో తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమంలో ప్రాణాలర్పించిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, తల్లి /తండ్రి /భార్యకు 25000 గౌరవ పెన్షన్ ఇస్తానని ఇప్పటివరకు దాని ఊసే లేదని అన్నారు. ప్రతి ఏడాది జూన్ 2నాటికీ అన్ని శాఖల్లో జాబ్ క్యాలండర్ ప్రకటించి సెప్టెంబర్ 17 లోపు నియామకాలు చేపడతమని హామీ ఇచ్చి ఇప్పటివరకు జాబ్ క్యాలండర్ విడుదల చేయలేదని సెప్టెంబర్ లోపు నియామకాలు ఎలా చేపడతారని ప్రశ్నించారు. మొదటి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అని చెప్పి మేఘ డిఎస్సీ అని చెప్పి 7 నెలలు గడుస్తున్న నియామకాలు పూర్తి స్థాయిలో జరగడం లేదని అన్నారు. మేఘ డిఎస్సి విడుదల చేయాలని బిజేవైఎం కార్యకర్తలు నిరసనలు చేస్తే పోలీసులతో నిర్భందించి, ముందస్తు అరెస్టులు చేసి, పలు చోట్ల లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే మేఘ డిఎస్సీ ప్రకటించి నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు.

కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో కుల గణన, బిసి కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన 6 నెలలోపే బీసీ రిజర్వేషన్లు పెంపోందిస్తామని, అలాగే కొత్త స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్ 23 నుండి 42 శాతం కి పెంచుతాం అన్న హామీని వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. గొల్ల కురుమలకు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 2వ దశ గొర్రెల పంపిణీ ఏమైంది అని ప్రశ్నించారు. జరిగిన మొదటివిడత కుంభకోణంలో గత ప్రభుత్వాన్ని కేసీఆర్ ని కాపాడే కుట్ర చేస్తుంది కాంగ్రెస్ రేవంత్ సర్కార్ అని అన్నారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు కోతలు అని రైతు సంక్షేమం కొరకు వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు అని చెప్పి రైతులను మోసం చేసిందని రైతన్నల సాగుకు ఇస్తానన్న 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేసారు.

అర్హులైన మీడియా మిత్రులకు ఇళ్ళ కేటాయింపు హామీ హామీగానే ఉందని అన్నారు. మేనిఫెస్టో లో పెట్టిన డిక్లరేషన్లు వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేసారు.

**నగరంలో సమస్యలు పరిష్కరించాలి.**

అర్బన్ నియోజకవర్గంలో అమ్మ వెంచర్, సోనీ ఫంక్షన్ హాల్ బ్రిడ్జి పనులు మద్యాంతరంగా నిలిచిపోయిన వాటిని పూర్తి చేయాలనీ, కంటేశ్వర్, గాజుల్ పేట్, దేవి టాకీస్ స్మశాన వాటికల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, నగరంలో

బొందెం చెరువు, రామర్తి చెరువు కబ్జా దారుల పైన చర్యలు తీసుకోవలని, శంబుని గుడి చుట్టూ ఉన్న అక్రమ షాపులను తొలగించాలని, పాత కలెక్టర్ కార్యాలయంలో 12 ఎకరాలలో స్పోర్ట్స్ స్టేడియం నిర్మించాలని జిల్లాలో జాతీయ స్థాయి క్రీడాకారులు ఉన్నారని వారికీ ఉపయోగకరంగా ఉంటుందని, భోధన్ బస్టాండ్ కాంప్లెక్స్ వంటి సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, కార్పొరేటర్స్ ఎరం సుధీర్, మాస్టర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ స్వప్న వర్మ ఆత్మహత్య

టాలీవుడ్‌లో విషాదం చోటుచేసుకుంది. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ స్వప్న వర్మ (33) ఆత్మహత్య చేసుకుంది. హైదరాబాద్‌లోని మాదాపూర్ కావూరి హిల్స్‌లో తాను ఉంటున్న ఎ÷-లాట్‌లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఆర్థిక ఇబ్బందులకు తోడు.. ఆరు నెలలుగా సినిమాలు లేకపోవడంతోనే ఆమె ఆత్మహత్య చేసుకుని ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. స్వప్న వర్మ స్వస్థలం రాజమండ్రి. మూడేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చింది. మాదాపూర్ కావూరి హిల్స్‌లోని తీగల హౌస్ అపార్ట్‌మెంట్ 101 ఎ÷-లాట్‌లో ఒంటరిగా ఉంటుంది. అయితే ఆరు నెలలుగా సినీ పరిశ్రమలో ఎలాంటి ప్రాజెక్టులు లేవు. దీంతో ఆర్థిక ఇబ్బందులు కూడా పెరిగిపోయాయి. ఈ క్రమంలోనే మానసికంగా ఒత్తిడికి గురైన ఆమె.. తన ఎ÷-లాట్‌లో రెండు రోజుల క్రితం ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింకుంది. ఎ÷-లాట్ డోర్ వేసి ఉండటంతో ఈ విషయాన్ని ఎవరూ ఇది గమనించలేదు. ఇవాళ ఉదయం ఎ÷-లాట్ నుంచి దుర్వాసన రావడంతో చుట్టుపక్కల వాళ్లు పోలీసులకు సమాచారం అందించారు. స్థానికుల సమాచారంతో అక్కడకు వచ్చిన పోలీసులు.. ఎ÷-లాట్ తలుపులు పగులగొట్టి చూడగా ఉరివేసుకుని స్వప్న వర్మ కనిపించింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు స్వర్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.





# రాజ్ తరుణ్ కేసులో ట్విస్ట్

లావణ్యకు నోటీసులు ఇచ్చిన పోలీసులు

టాలీవుడ్ నటుడు రాజ్ తరుణ్ తనని మోసం చేశాడంటూ అతని ప్రేయసి లావణ్య పోలీసులకు ఫిర్యాదు ఇచ్చిన విషయం తెలిసిందే. రాజ్ తరుణ్ తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి వదిలేసి వెళ్లిపోయాడని లావణ్య నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. తాము విడిపోవడానికి కారణం ఓ సినీ నటి అని, రాజ్ తరుణ్‌ను వదిలేయకపోతే చంపేసి బాడీ కూడా దొరకకుండా చేస్తామని బెదిరించినట్లు సినీ నటితోపాటు ఆమె సోదరుడిపై ఫిర్యాదు చేసింది లావణ్య. అయితే ఈ కేసులో పోలీసులు లావణ్యకే రివర్సులో నోటీసులిచ్చారు. ఈ నోటీసులో ఫిర్యాదుకు సంబంధించి తగిన ఆధారాలు సమర్పించాలని 91 సీఆర్‌పీసీ కింద నోటీసులు జారీ చేశారు. అయితే ఈ నోటీసులపై ఇంకా లావణ్య స్పందించలేదు. మరోవైపు లావణ్యను విచారణకు పిలిస్తే.. తన వైపు వాదనలను కూడా వినిపిస్తానని నటుడు రాజ్ తరుణ్ నార్సింగి పోలీసులతో చెప్పినట్లు సమాచారం. కాగా.. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.పదకొండేళ్లుగా రాజ్‌తరుణ్‌తో రిలేషన్‌షిప్‌లో ఉన్నా. గుడిలో కూడా పెళ్లి చేసుకున్నాం. కానీ తన సినిమాలో నటిస్తోన్న హీరోయిన్‌తో అఫైర్ పెట్టుకొని నన్ను వదిలేశాడు. 3 నెలల క్రితం రాజ్ తరుణ్ ఇంటి నుంచి వెళ్లిపోయి దూరంగా ఉంటున్నాడు. రాజ్ తరుణ్‌ను వదిలేయకపోతే చంపేసి బాడీ కూడా మాయం చేస్తామని బెదిరిస్తున్నారు. రాజ్ తరుణ్ నా ప్రపంచం..రాజ్ తరుణ్ నాకు కావాలి. నాకు న్యాయం చేయాలి. గతంలో తనను డ్రగ్స్ కేసులో కావాలనే ఇరికించారని లావణ్య ఆవేదన వ్యక్తం చేసింది. ఈ కేసులో అరెస్టై 45 రోజులు జైల్లో ఉన్నానని.. ఆ సమయంలో రాజ్ తరుణ్ తనకెలాంటి సాయం చేయలేదని పేర్కొంది లావణ్య. అయితే ఈ వ్యాఖ్యలపై స్పందించిన రాజ్ తరుణ్.. లావణ్యను నేను మోసం చేసిన మాట అవాస్తవం. లావణ్యతో నేను ఇంతకుముందు రిలేషన్‌లో ఉన్నాను. కానీ లావణ్య డ్రగ్స్ వాడడం మొదలుపెట్టింది. అదే కాకుండా వేరే అబ్బాయితో లావణ్య రిలేషన్‌షిప్‌లో ఉంది. కన్న తండ్రిని కూడా లావణ్య మోసం చేసింది. ఇంట్లో ఉంటునే నన్ను టార్చర్ పెట్టింది. అందుకే లావణ్య టార్చర్ భరించలేకపోయా.. లావణ్యను నేను మోసం చేయలేదు. తానే నన్ను మోసం చేసింది. అందువలనే నేను జీవితంలో పెళ్లి చేసుకోవద్దు అనుకుంటున్నా అంటూ రాజ్ తరుణ్ వెల్లడించాడు.

# రాజమౌళిపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ



'బాహుబలి', 'ఆర్‌ఆర్‌ఆర్'లతో ప్రపంచాన్ని ఆకర్షించిన రాజమౌళిపై నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీ రూపొందించింది. దీని స్ట్రీమింగ్ తేదీని, ఇందులో ఏం చూపనున్నారో తెలుపుతూ తాజాగా ఆ సంస్థ పోస్ట్ పెట్టింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేసింది. 'మోడ్రన్ మాస్టర్స్' పేరుతో ఇది రానున్నట్లు తెలిపింది. 'ఒక మనిషి.. అనేక బ్లాక్‌బస్టర్‌లు.. అంతులేని ఆశయం. ఈ లెజెండరీ దర్శకుడు ఇంత గుర్తింపు తెచ్చుకోవడానికి ఎంత కష్టపడ్డారు? ఎన్ని సంవత్సరాలు పట్టింది? ఇలాంటి అంశాలతో 'మోడ్రన్ మాస్టర్స్' రూపొందింది. ఆగస్టు2 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానుంది' అని సంస్థ పేర్కొంది. దీన్ని అనుపమా చోప్రా సమర్పించనున్నారు. ఈ డాక్యుమెంటరీలో పలువురు హాలీవుడ్ దర్శకులు, సినీ ప్రముఖులు రాజమౌళిపై వారి అభిప్రాయాలను తెలియజేయనున్నారు. టాలీవుడ్ స్టార్ హీరోలు కూడా ఈ దర్శక ధీరుడితో వారి అనుబంధాన్ని పంచుకోనున్నట్లు తెలుస్తోంది. రాజమౌళి ప్రస్తుతం మహేశ్‌బాబుతో తీయనున్న ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నారు. దీని ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇందులో ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ హీరోయిన్‌గా, హాలీవుడ్ ప్రముఖ నటుడు క్రిస్ హెమ్స్‌వర్త్ కీలకపాత్ర పోషించనున్నారని కూడా జోరుగా ప్రచారమవుతోంది. త్వరలోనే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రానుందని సమాచారం.

# దుమ్మురేపుతున్న కల్కి వసూళ్లు



800కోట్లకు చేరినట్లు చిత్రబృందం పోస్ట్

ప్రభాస్ కీలక పాత్రలో నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కల్కి 2829 ఏడీ' హవా కొనసాగుతోంది. యాక్షన్ సన్నివేశాలు, విజువల్ ఎఫెక్ట్స్‌తో అత్యంత ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్న ఈ చిత్రం కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. తొలిరోజే రూ.191.5 కోట్లు వసూలు చేసిన 'కల్కి' ఇప్పుడు రూ.800కోట్లను తన ఖాతాలో వేసుకుంది. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం పోస్ట్ పెట్టింది. ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఓ ఫొటోను షేర్ చేసింది.

ఈ మైథాలజీ సైన్స్ ఫిక్షన్ ఫిల్మ్ రూ.1000 కోట్ల క్లబ్‌లో చేరడమే తరువాయి అంటూ ప్రభాస్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు 'కల్కి 2829 ఏడీ' విడుదలకు ముందే అమెరికాలో ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా అక్కడ ఈ చిత్రం నిడివి తగ్గించినట్లు తెలుస్తోంది. దాదాపు 3 గంటలపైన నిడివి ఉన్న 'కల్కి'.. ఇకపై 2.45 గంటలు ప్రదర్శితం కానుంది. చిత్ర నిర్మాణ సంస్థ పెట్టిన ఓ పోస్టర్‌లో ఈ విషయం స్పష్టమవుతోంది.

# మరో మూడేళ్లకు.. కల్కి సెకండ్ పార్ట్



ప్రభాస్ కథానాయకుడిగా, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వచ్చిన 'కల్కి 2898ఏడి' సినిమా గత వారం విడుదలైంది. ఈ సినిమాకి మిశ్రమ స్పందన లభించింది అనే చెప్పాలి. ఇందులో బాలీవుడ్ లెజండరీ నటుడు అమితాబ్ బచ్చన్, ఇంకొక లెజండరీ నటుడు కమల్ హాసన్ కూడా వున్నారు. ఇప్పుడు విడుదలయింది మొదటి పార్టు అని, రెండో పార్టు ఇంకో మూడు సంవత్సరాల తరువాత విడుదలయ్యే అవకాశం ఉందని అంటున్నారు. సినిమాలో ప్రభాస్ పాత్ర నిడివి చాలా తక్కువయిందని టాక్ వినిపించింది అన్న సమాధానానికి దర్శకుడు రెండో పార్టులో ఎక్కువ ఉంటుంది అని చెప్పారు. ఈ సినిమా ఫస్ట్ హాఫ్ అయ్యేసరికి చాలామంది ప్రేక్షకులకి అర్థం కాలేదు. సినిమా కూడా చాలా నెమ్మదిగా సాగుతూ ఉండటంతో ప్రేక్షకులకి కొంచెం బోర్ కూడా కొట్టింది అనే వార్తలు వినిపించాయి. అదే విషయాన్ని దర్శకుడు నాగ్ అశ్విన్ కూడా ఒప్పుకున్నారు. కాంప్లెక్స్‌లో సన్నివేశాలని కొంచెం వేరేగా చూపిస్తే నిడివి తగ్గి ఉండేదని చెప్పారు. ఆ విమర్శని నేను పాజిటివ్ గానే తీసుకుంటున్నాను అని చెప్పారు నాగ్ అశ్విన్. అలాగే సినిమా అయ్యాక డబ్బింగ్ కూడా బాగోలేదని సామాజిక మాధ్యమాల్లో బాగా విమర్శలు వచ్చాయి. దానికి నాగ్ అశ్విన్ కూడా డబ్బింగ్ అనుకున్నంత సరిగ్గా రాలేదని ఒప్పుకున్నారు. ఆ పాత్ర వేసినవాళ్ళే డబ్బింగ్ చెపితే బాగుంటుంది అని చెప్పించాం, కానీ అది పట్టినట్టు ఉందని తరువాత అర్థం అయింది అని నాగ్ అశ్విన్ చెప్పారు. నేపథ్య సంగీతం గురించి మాట్లాడుతూ కూడా కొన్ని చోట్ల బాగుంది, కొన్ని సన్నివేశాల్లో ఇంకా కొంచెం బాగుంటే బాగుండేది అనే ఫీలింగ్ తనకి కూడా వచ్చింది అని నాగ్ అశ్విన్ అన్నారు.

# పింక్‌లో పరిమళించిన దేశీ బార్బీ!



ఖుషీ కపూర్ ఇన్ స్టా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. హీరోయన్ గా ఎంట్రీ ఇవ్వడానికి ముందే అమ్మడు ఫాలోయింగ్ లోపీక్స్ కి చేరేలా ఉంది. ఇప్పటికే అమ్మడి ఖాతాలో మిలియన్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఇదంతా హీరోయిన్ కాక ముందే..ఇక నటిగా ఎంట్రీ ఇచ్చిన తర్వాత మామ్ ఇమేజ్ తో ఇంకే స్థాయికి రీచ్ అవుతుందో చెప్పాల్సిన పనిలేదు. ఇన్ స్టా అనేది బాలీవుడ్ భామలకు ప్రచారం పరంగా ఓ వెపన్ లా మారిపోయింది.ఈజీగా తమని తాము ఎలా ప్రచారం చేసుకోవాలో? తెలివైన భామలుగా వాళ్లను చెప్పొచ్చు. ఇప్పటికే ఖుషీ హాట్ హాట్ అందాలతో ఎన్నో ఫోటోలను పోస్ట్ చేసింది. వాటిలో సంప్రదాయ షూట్లు వెతికితో దొరకడం కష్టం. అలాటి ఖుషీ కపూర్ నుంచి ఊహించని ట్రీట్ అందేసింది. తాజాగా అమ్మడు పింక్ సారీలో పరిమళించిన తీరు చూస్తే వావ్ అనాల్సిందే. ఆ రేంజ్ లో ఖుషీ కవ్వించేస్తోంది.పింక్ సారీపై మ్యాచింగ్ బ్లౌజు ధరించి ఆ చీరకే వన్న తీసుకొచ్చింది. పింక్ డిజైన్ పై సన్నని మెరుపు మరింత అందంగా ప్రొజెక్ట్ చేస్తుంది. ఇక బ్లౌజ్ ని రెగ్యులర్ డిజైన్ కి భిన్నంగా డిజైన్ చేసింది. స్లీవ్స్ ని కవర్ చేస్తూ షోల్డర్ ని ఫ్రీ చేసింది. నెక్..చెవులకు ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ మరింత అందంగా మలిచాయి. మొత్తంగా ఖుషీ నుంచి ఇదొక ఫ్రెష్ ఫీల్ నిండిన పిక్ అనొచ్చు.గతంలోనూ చీరందంలో మురిపించింది. కానీ పింక్ సారీ ప్రత్యేకత ఎంతైనా ఆ రంగుకే సొంత కదా. ప్రస్తుతం ఖుషీ కపూర్ నటిగా బిజీ అవుతుంది. కరణ్ జోహార్ బ్యానర్ లోనే అమ్మడు హీరోయిన్ గా ఎంట్రీ ఇస్తోంది. ఆ ప్రాజెక్ట్ పనుల్లోనే కొన్ని నెలలుగా బిజీగా ఉంది. జాన్వీ కపూర్ కెరీర్ సెట్ అయిన నేపథ్యంలో డాడ్ బోనీ కపూర్ ఖుషీ పై దృష్టి పెట్టి పనిచేస్తున్నారు.

# చిరుత పిల్ల చెల్లి సూపర్ హాట్ ట్రీట్!



ఇన్ స్టా బ్యూటీ ఐశాశర్మ సూపర్ హాట్ సెన్సేషన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు సూపర్ హాట్ ఫోటోలతో సెగలు పుట్టిస్తుంది. మోడ్రన్ దుస్తుల్లో..చిట్టిపొట్టి నిక్కర్లలో మంటలు రేపుతుంది. అమ్మడు ఎలాంటి పిక్ అయినా ఇన్ స్టాకి ఎక్కాల్సిందే. అక్కడ రచ్చ జరగాల్సిందే అన్న రేంజ్ లో ఎలివేట్ అవుతుంది. తాజాగా అమ్మడు గాగ్రా చోలీ దుస్తుల్లో తళుక్కున మెరిసింది.క్రీమ్ కలర్ డిజైన్ లో ఐశా ఎంతో అందంగా కనిపిస్తుంది. నెక్ ని నెక్లెస్ తో ఎంతో అందంగా అలంకరిం చింది. చెవులకు మ్యాచింగ్ రింగులు ధరించింది. స్కిన్ అండ్ డ్రెస్ కి ఫిట్ అయ్యేలా హెయిర్ ని గోల్డ్ కలర్ లోకి మార్చింది. అవన్నీ పక్కనబెడితే ఒక క్లోజప్ షాట్ లో చోలీ దుస్తుల్లో సైతం అమ్మడు అందాల విందు చేసింది. క్లీవేజ్ ని అంతే హైలైట్ చేసింది. అమ్మడి సంతోషమంతా ఆ నవ్వులోనే కనిపిస్తుంది.ఆ సిరీస్ కి సంబంధించిన ఫోటోలు కొన్ని నెట్టింట వైరల్ అవుతున్నాయి. అభిమానులు తనివి తీరా చూసి ఆస్వాదిస్తున్నారు. నటిగా సక్సెస్ కాకపోయినా ఇన్ స్టా క్వీన్ గా వెలిగిపో తుందంటే? అమ్మడి బ్యూటీనే కారణం. ఫేమస్ అవ్వడానికి సినిమాల్లోనే నటించాలా? సోషల్ మీడియాతో ఎంత పాపులర్ అవ్వొచ్చని నేటితరం భామలు రుజువు చేస్తున్నారు. అందులో ఐషా శర్మ ముందు వరుసలో ఉంటుంది.అలాగని అమ్మడు సినిమా అవకాశాలు లైట్ తీసుకో లేదు. తన ప్రయత్నాలు తాను సీరియస్ గానే చేస్తోంది. కాకపోతే సొగసరికి టైమ్ కలిసి రావడం లేదు. మరోవైపు సిస్టర్ నేహాశర్మ కూడా సిస్టర్ కోసం పరిచయాల్ని తవ్వి తీస్తోంది. నీ దేనికైనా టైమ్ రావాలి. ఐశా విషయంలో ఆసమయం ఆలస్యమవుతోంది. అప్పటి వరకూ నీరిక్షణ తప్పదు.

వేగుచుక్క
TELUGU DAILY NEWS
తెలంగాణం







# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.

## హైకోర్టు జడ్జి సుజోయ్ పాల్ హితవు.

## న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు.



**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జూలై 06**

భవిష్యత్తును అంధకారంగా మారుస్తూ జీవితాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సుజోయ్ పాల్ హితవు పలికారు. ప్రత్యేకించి ఉజ్వల భవిత కలిగిన విద్యార్థులు మత్తు పదార్థాల వైపు మళ్లకుండా, తమ లక్ష్యం దిశగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, హైకోర్టు జడ్జి శ్రీసుధ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరీ, జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ జోనల్ డైరెక్టర్ సచిన్ గోర్పడే, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ సుజోయ్ పాల్ మాట్లాడుతూ, తాము చదువుకునే రోజుల్లో విద్యార్థుల ఆత్మహత్యలు ఉండేవి కావని, డ్రగ్స్ అనే పదమే వినిపించేది కాదన్నారు. కానీ నేడు అనేకమంది విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటుపడి మానసిక కుంగుబాటుకు లోనవుతూ బలవన్మరణాలకు పాల్పడుతుండడం ఆందోళన కలిగించే అంశంగా మారిందన్నారు. అందుబాటులోకి వచ్చిన అధునాతన సాంకేతికత, సమాచార విప్లవంతో విజ్ఞాన పరమైన అనేక అంశాలను తెలుసుకునే వెసులుబాటు ఏర్పడిందని, అదే సమయంలో యువత, విద్యార్థులు పెడద్రోవ పట్టేందుకు కూడా ఇవి కారణభూతంగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు. స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పర్చుకుని నిరంతర కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో గమ్యం దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. లక్ష్యం వైపు పయనించే క్రమంలో ఎదురయ్యే అపజయాలు, ప్రతీకూల పరిస్థితులను చూసి ఎంతమాత్రం వెనుకంజ వేయకూడదని, జీవితంలో గెలుపోటములు ఒకే నాణానికి రెండు పార్శ్వాలు వంటివని ఉద్బోధించారు. విద్యార్థి దశ నుండే క్రీడలు, వ్యాయామాలు వంటివి ఆచరిస్తే, గెలుపోటములను సమానంగా స్వీకరించే మానసిక స్థైర్యం అలవడుతుందని అన్నారు. వివిధ రంగాలలో ఉన్నత స్థానాలకు చేరిన వారిని స్ఫూర్తిగా తీసుకుంటూ, మన లోపాలను సరిదిద్దుకుని ముందుకెళ్తే తప్పనిసరిగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని హితబోధ చేశారు.

హైకోర్టు జడ్జి పి.శ్రీసుధ మాట్లాడుతూ, బాధ్యతల భారం తెలియని నేటి తరం పిల్లలు, చిన్నచిన్న కారణాలకే మానసిక సమతుల్యాన్ని కోల్పోతున్నారని, అలాంటి వారు ఎంతో సులభంగా డ్రగ్స్ వైపు మొగ్గుచూపుతూ వాటికి బానిసలుగా మారి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, తమను తాము పరిరక్షించుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ కు అలవాటుపడినట్లు గమనిస్తే, వెంటనే వారి తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలియజేయాలని, దీనిని సామాజిక బాధ్యతగా గుర్తించాలని సూచించారు.

ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటికి దూరంగా ఉండేందుకు అనుసరించాల్సిన పద్ధతులు, డ్రగ్స్ వినియోగం, వాటిని కలిగి ఉండడం వల్ల ఎదుర్కోవాల్సి వచ్చే శిక్షలు తదితర అంశాల గురించి నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ జోనల్ డైరెక్టర్ సచిన్ గోర్పడే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సవివరంగా తెలియజేశారు. డ్రగ్స్ శారీరక, మానసిక దౌర్బల్యతను కలిగించడమే కాకుండా, సమాజానికి కూడా ఎంతో హానికారకంగా మారాయని అన్నారు. కాగా, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాల గురించి జిల్లా జడ్జి సునీత కుంచాల వివరించారు. ఈ సదస్సులో న్యాయాధికారులు, వివిధ పాఠశాల, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఆయా శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.















